నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 15, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES

# సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష

## ఉమ్మడి జిల్లాలో పరిస్థితి, అనుమతులు, నిధులపై ఆరా

### వారం రోజుల్లో సమగ్ర నివేదికకు ఆదేశాలు



మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే పద్మావతి

### మంత్రి ఉత్తమ్ బాధ్యతల స్వీకరణ

రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సచివాలయంలోని 4వ అంతస్తులో గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయన సతీమణి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

- వారం రోజుల్లో సమగ్ర నివేదికకు ఆదేశాలు
- అనంతరం మరోసారి పూర్తి స్థాయి సమీక్షకు నిర్ణయం
- డిప్యూటీ సీఎం భట్టి చాంబర్‌లో నిర్వహణ
- పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, జిల్లా మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి
- హాజరైన జిల్లా ఎమ్మెల్యేలు, ఇరిగేషన్ శాఖ అధికారులు
- ప్రాజెక్టుల వారీగా నివేదిక అందజేసిన గుత్తా

ఉమ్మడి జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మంత్రులు, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ప్రాజెక్టుల తాజా పరిస్థితి, పనుల నిర్వహణ, అనుమతులు, ఆర్థిక అవసరాలపై ప్రధానంగా చర్చించారు. జిల్లా పరిధిలోని ప్రాజెక్టుల వారీగా సమగ్ర నివేదిక రూపొందించాలని ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులను మంత్రులు ఆదేశించారు. ఈ నివేదిక అనంతరం త్వరలోనే ప్రాజెక్టుల వారీగా మరోసారి పూర్తి స్థాయిలో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. కాగా, జిల్లా ప్రాజెక్టులపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఓ నివేదికను మంత్రులకు అందజేశారు. అందులో ప్రస్తుత స్థితి, చేసిన ఖర్చు, నిధుల అవసరాలు, ప్రాజెక్టుల ప్రాధాన్యతల గురించి ప్రస్తావించారు. గురువారం సాయంత్రం సచివాలయంలోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చాంబర్‌లో జరిగిన సమావేశానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ)*

8లో..

# మొక్కవోని దీక్ష

## హరితహారం కోసం గ్రామాల్లో మొక్కల పెంపకం

- జిల్లాలో 42.18లక్షల మొక్కలు లక్ష్యం
- ఈ ఏడాది కొత్తగా 3.49లక్షల సీడ్
- నర్సరీల్లో 30రకాల మొక్కల పెంపునకు ప్రణాళిక
- 418 గ్రామ పంచాయతీల్లో కొన సాగుతున్న పనులు
- నర్సరీల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



బీబీనగర్ మండలం నెమరుగొమ్ముల నర్సరీలో కొనసాగుతున్న బ్యాగ్ ఫిల్లింగ్ పనులు

హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు జిల్లా అధికారులు ప్రణాళిక రూపొందించారు. మొక్కల పెంపకం కోసం నర్సరీలు సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా 421 గ్రామపంచాయతీల్లో నర్సరీల పనులు ముమ్మరంగా నడుస్తున్నాయి. ఈ విడుత హరిత హారం కోసం కొత్తవి, పాతవి కలిపి 42.18లక్షల మొక్కలు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందులో 3.49లక్షల సీడ్ వేయగా, గతేడాదివి, కన్వర్షన్ కలిపి మరో 7,59,815 మొక్కలు ఉన్నాయి. జిల్లాలో అత్యధికంగా తుర్కపల్లి మండలంలో 3.79లక్షలు ఉన్నాయి. ఆయా గ్రామపంచాయతీల్లో లక్ష్యానికి అనుగుణంగా పండ్లు, పూలు, నీడనిచ్చే 30 రకాల మొక్కలను పెంచుతున్నారు. వచ్చే ఏడాది జూన్, జూలై నాటికి ఇవి అందుబాటులోకి రానున్నాయి.

*– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ)*

5లో..

# రాష్ట్రపతి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

## పనులను పరిశీలించిన కలెక్టర్ హనుమంతు కే జెండగే, చేనేత, జౌళి శాఖ అధికారులు



శ్రీ రంజన్ సిల్క్ యూనిట్‌లో చేనేత పనులను పరిశీలిస్తున్న యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే, చేనేత జౌళిశాఖ కమిషనర్ వర్షిణి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 20న భూదాన్‌పోచంపల్లికి రానున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. చేనేత జౌళిశాఖ కమిషనర్ వర్షిణి, కలెక్టర్ హనుమంతు కే జెండగే చేనేత అధికారులతో కలిసి గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, టూరిజం సెంటర్, చేనేత కార్మికుల సమావేశం ఏర్పాటు చేస్తున్న ఫంక్షన్‌హాల్‌కు చేరుకుని పలు సూచనలు ఇచ్చారు.

*– భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 14*

8లో..

# ఆటో డ్రైవర్లకు జీవనభృతి కల్పించాలి

## ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులకు ప్రతి నెలా రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్

### నల్లగొండలో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

6లో..




నల్లగొండలో ఆందోళన చేస్తున్న ఆటో డ్రైవర్లు